రిజిస్టర్డు నెం. 13 | స్థాపితం: 1930 | 22-2-1991 | శుక్రవారం | రు. 1.50 లు

# జమీన్‌రైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 62 సంచిక 8 | స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి | సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

### హనుమన్న తప్పుల చిట్టా తయారౌతూంది!

## పిసిసి పై ఫిర్యాదు!

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ అధిష్టానవర్గానికి ఫిర్యాదుచేయాలని రాష్ట్ర కాంగ్రెస్‌లో ఒకవర్గం నిర్ణయించుకున్నట్లు తెలిసింది. శ్రీ హనుమంతరావు పిసిసి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిననాటినుంచి నేటివరకు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వ కార్యకలాపాల్లో నేరుగా జోక్యంచేసుకున్న సందర్భాలను ఉటంకిస్తూ ఒక జాబితాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. గాంధీభవన్‌ను మినీ సెక్రటేరియట్‌గా మార్చుకొని 'సర్వం తానే' అన్న ధోరణితో వ్యవహరిస్తున్న పిసిసి అధ్యక్షునికి ఇప్పటికైనా 'బ్రేక్' వేయకపోతే రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ట దిగజారుతుందని సీనియర్ నాయకులుసైతం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటూ ఉన్నతాధికారులకు లేఖల ద్వారా, టెలిఫోన్‌ద్వారా ఆదేశాలు జారీ చేయటం ఎంతమాత్రం మంచిదికాదని పార్టీవర్గాలంటున్నాయి.

గాంధీ భవన్ నిర్వహణ తీరుతెన్నుల వల్ల కూడా పలువురు కార్యవర్గ సభ్యులు పెదవి విరుస్తున్నారు. పిసిసిలోని ఏడుగురు ఉపాధ్యక్షులకు ఒకే గదిలో కుర్చీలు, బల్లలు వేసి కూర్చోమనడం పిసిసి అధ్యక్షుడి నిరంకుశ ధోరణికి

**రాజధాని లేఖ**

నిదర్శనమని ఉపాధ్యక్షులు బహిరంగంగా ధ్వజమెత్తారు. తమకు ప్రత్యేకంగా గదులు కేటాయించకుండా ఉద్దేశ్యపూర్వకంగానే హనుమంతరావు ఇలా చేస్తున్నారని వారంటున్నారు. వారం రోజుల్లోగా తమకు ప్రత్యేక గదులు కేటాయించక పోయినట్లయితే పిసిసి చీఫ్ తప్పుల జాబితాతో అధిష్టానవర్గానికి ఫిర్యాదుచేయాలని వారు నిర్ణయించుకున్నారు. తమకు జరిగిన అవమానానికి నిరసనగా గాంధీ భవన్ మెట్లుకూడా ఎక్కరాదని వారు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అయితే పిసిసి చీఫ్ తనతప్పును అంగీకరించి తమ గౌరవాన్ని కాపాడేపక్షంలో తిరిగి తాము గాంధీ భవన్‌లో అడుగు పెట్టగలమని వారంటున్నారు.

ఇలావుండగా సొంత పార్టీలోనేగాకుండా ప్రతిపక్షాలుసైతం హనుమంతరావు ధోరణిపై ధ్వజమెత్తుతున్నాయి. భారతీయ జనతా పార్టీ శాసనసభా నాయకుడు శ్రీ సిహెచ్. వి. విద్యాసాగరరావు పిసిసి అధ్యక్షుడి పనితీరును తీవ్రంగా దుయ్యబట్టారు. విధాన పరమైన నిర్ణయాలను తాను, ముఖ్యమంత్రి కలిసి అమలు పరచగలమని హనుమంతరావు ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని ఆయన అన్నారు. హనుమంతరావు రాష్ట్ర పరిపాలనలో అనుచితజోక్యం చేసుకుంటున్నారని, రాజ్యాంగేతరశక్తిగా వ్యవహరిస్తున్నా

— కొరవ 12 వ పేజీలో

## నెల్లూరుపోలీసు నిస్తేజము నిర్వీర్యమైపోయింది!

నెల్లూరుటౌన్ చోరీ వర్తకం సామ్రాజ్యంగా మారిపోయింది. పోలీసు శాఖ నిర్వీర్యంగా, నిస్తేజంగా, నిస్సహాయంగా చేతులు వెల్లికలవేసి, చతికిలబడి కూర్చోవడంతో - దొంగలకు పట్టపగ్గాలు లేకుండాపోయింది. టౌన్‌లో చోరీజరగని రాత్రిలేదు, ప్రాంతంలేదు. రాత్రిళ్ళు నిద్రచెడగొట్టుకోవడ మెందుకనుకున్నారేమో, దొంగలు పట్టపగలే దర్జాగా, దురానాగా ఇల్లు కొల్లగొట్టి పోతున్నారు. పోలీసులంటే దొంగలకు గడ్డిపోచతో సమానమైపోయింది. ప్రజలలో విశ్వాసం సన్నగిల్లింది. దొంగతనానికి గురైనవారు గుండెలుబాదుకొని, కన్నీళ్ళు పెట్టుకొని, తమఖర్మ ఇట్లాకాలిందని సరిపెట్టుకుంటున్నారు; ఇతరులు తమవంతు ఎప్పుడు వస్తుందోనన్న ఆందోళనతో, అలజడితో హడలిచస్తూ, కళ్ళలో వత్తులువేసుకొని దివారాత్రులు కాపలా కాసుకుంటున్నారు.

ఈ నెలలోనే పోలీసుకు రిపోర్టయిన చోరీలసంఖ్య పాతికకు మించుతున్నది. రిపోర్టుకానివి అంతకు రెట్టింపువుంటాయి. ఫిర్యాదుచేస్తే పోయినసొత్తు వచ్చేసంగతి దేముడెరుగు, స్టేషన్లచుట్టూ అదనపుబాధ్య, త్రిప్పటతో ఒంట్లోని సత్తువ కరిగి పోవడంతప్ప, ఏ ప్రయోజనమూ లేదన్న

> **పట్టపగలు దోపిడీలు**
> **పెచ్చుపెరిగి పోతున్నా**
> **పట్టించుకునేవారు లేరు!**
> **ముఖ్యమంత్రిగారూ—**
> **మీ స్వంతజిల్లా**
> **దుస్థితి గమనించండి!**

నిస్పృహాప్రాయానికి వచ్చేశారు పౌరులు.

రాత్రి ... ఒక ఇంట్లో దొంగతనం జరిగిందని ఈ విలేఖరి ఇన్స్‌పెక్టర్ గారికి ఫోన్ చేసి చెప్తే. "మంచిదండి, మా స్టేషన్‌లో చెప్పండి. చూసుకుంటారు" అన్నారు. మంచి దేనికో ఆ ఇన్స్‌పెక్టర్

—కొరవ 12 వ పేజీలో


నవనాగరికతకు నమూనాగా - నెల్లూరు యువకులను తీర్చిదిద్దే రెడీమేడ్ షోరూమ్

23-2-91 తేది గొప్ప ప్రారంభం

ఇంతగొప్పషోరూమ్ నెల్లూరులో ఉండటం నెల్లూరుకే గర్వకారణం





విమల్ క్రియేషన్స్
జెంట్స్ రెడీమేడ్ గార్మెంట్స్ షోరూమ్
విమల్ జంక్షన్ -(విమల్ సిల్క్ హౌస్ మిద్దెపైన)
కాపువీధి, నెల్లూరు-524 001 ఫోన్ : 25420

ప్రారంభోత్సవ కానుకగా తొలిరోజు కొనుగోలుపై 10% డిస్కౌంట్!

ప్రారంభకులు: శ్రీ జె.కె. రెడ్డి, M.L.A.
ముఖ్యఅతిథులు: శ్రీ ఆనం వివేకానంద రెడ్డి
శ్రీ కలవకూరు చంద్రశేఖర రెడ్డి

Park Avenue | Van Heusen | Louis Philippe | dunhill
Cavalier Shirts | STENCIL | Cambridge | proline
FLYING MACHINE | ACTION | Kinger | STUFF

Vimal JUNCTION | Vimal SILK HOUSE SUITINGS AND SHIRTINGS | Vimal CREATIONS GENTS READY MADE GARMENTS
GENTS READY MADE GARMENTS

అందరికి ఇదే మా ఆహ్వానం
Rtn. I. వెంకటేశ్వరరావు B.Com. • Lion I.U. భాస్కరరావు M.Sc.

## స్వయంగా వ్యాపారం చేసుకోలేని సంపన్నులకొక సదవకాశం-
## చిత్రపరిశ్రమతో సహభాగస్వామ్యం పొందే సౌకర్యం!



మా తిరుపతిరెడ్డి డాక్టరు వృత్తి వదిలి తెలుగు సినిమా రంగంలో
'ఖైదీ'తో సంచలనం సృష్టించి, అటు ఫైనాన్సింగ్‌లో,
ఇటు నిర్మాణరంగంలో అపార అనుభవాన్ని సంపాదించి,
చిత్రనిర్మాణం, పంపిణీ, ఫైనాన్స్, డబ్బింగ్
తదితర రంగాలలో సమష్టి వ్యాపారం చేసేందుకు

## సంయుక్త ఫిలిమ్స్ లిమిటెడ్

స్థాపించినందుకు

**శుభాకాంక్షలందజేస్తున్నాను.**

మిత్రులు, శ్రేయోభిలాషులు, స్వయంగా వ్యాపారం చేసుకోలేని
సంపన్నులు ఈ సంస్థలో సహభాగస్వాములై
సహాయ సహకారాలందించి చిత్రపరిశ్రమ
సౌభాగ్యాలన్నీ పొందాలని విజ్ఞప్తిచేస్తున్నాను

కలవకూరు చంద్రశేఖర్ రెడ్డి
(K V R)
నెల్లూరు

# పెట్రోలు కరువుతో హీరోలు స్కూటర్లపై తిరుగుతున్నారు!

గల్ఫ్‌యుద్ధం మూలంగా ఏర్పడిన పెట్రోలు కొరతను పట్టుకోడానికి కొన్ని సినిమా కంపెనీలలో మొపెడ్లు, స్కూటర్లు కొన్నారు. ఇదివరకు షూటింగ్ ప్రోగ్రాంగురించి ప్రొడక్షన్ మేనేజరు కారులోనో, ప్రైవేట్ టాక్సీలోనో అందరి ఇళ్ళకూ వెళ్ళి చెప్పి వస్తుండేవాడు. ఇప్పుడు స్కూటర్‌లోనే వెళ్ళి చెప్పిరావడం జరుగుతోంది. షూటింగ్ ముగిశాక పెద్ద ఆర్టిస్టులైతే కంపెనీకారులో ఇంటికి చేర్చగా, ఒంటరిగా ఇంటికి బయలుదేరే వారు. ఇప్పుడు దర్శకునితోపాటు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇతర సాంకేతిక నిపుణులనూ

**మద్రాసు సినిమావార్తలు**

కారులో కూర్చోబెడుతున్నారు. కాలానికి తగ్గట్టు మారక తప్పదంటేదు. తల్లి విజయ నిర్మలకు స్వంత పెట్రోల్‌బంకు వుండి కూడా హీరో నరేష్ పొదుపునిమిత్తం 'కెనెటిక్‌హోండా' కొన్నాడంటే ఆలోచించండి!

## నెల్లూరులో "మౌన సంగ్రామం"

నెల్లూరు పొదలకూరు రోడ్డులో ఉన్న జయచంద్రారెడ్డి భవనంలో ఫిబ్రవరి 10న పి. రాజశేఖరరెడ్డి పూజా కార్యక్రమాలు, నేదురుమల్లి పద్మనాభరెడ్డి క్లాప్‌తో ప్రారంభమైన "మౌన సంగ్రామం" చిత్రానికి, గతంలో కె. విశ్వనాథ్, ఎ. కోదండరామిరెడ్డి ప్రభృతుల వద్ద శిష్యరికం చేసిన పి. శివకుమార్ రెడ్డి దర్శకుడు. నెల్లూరు పరిసరాలలో ఫిబ్రవరి 25 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. సురేష్ పక్కన బొంబాయితార 'శ్వేతనాయిక' నటిస్తోంది. రంగనాథ్, నూతన్‌ప్రసాద్, సంజీవి, రాధాకృష్ణమూర్తి ఇతర పాత్రధారులు. మాటలు: సత్యానంద్. సంగీతం: ఇళయరాజా. కెమెరా: ఎల్. సుధాకర్‌రెడ్డి, రవీంద్రనాథ రెడ్డి కూర్పు: పి. నంద కుమార్‌రెడ్డి. సమర్పణ: పి. శ్రీనివాస రెడ్డి. నిర్మాతలు: బి. కృష్ణమాచార్య, పి: సుబ్బరామిరెడ్డి, డి. ప్రదీప్ రెడ్డి, పి. ఇంద్రసేన.

## విశ్వనట చక్రవర్తి ఎస్. వి. రంగారావు

నటనకు భాష్యంచెప్పిన స్వర్గీయ ఎస్. వి. రంగారావు నటించిన పలుచిత్రాలలోని ముఖ్యమైన సన్నివేశాలను ఏర్చి కూర్చి, ఆయన సతీమణి ఎస్. వి. లీలావతి 'విశ్వనట చక్రవర్తి' అనే చిత్రాన్ని ఎస్. వి. ఆర్. ఆర్ట్ ఫిలిమ్స్ పతాకంలో తయారు చేస్తున్నారు. చిత్రం మొదటిభాగం నలుపు-తెలుపులోనూ, రెండోభాగం వర్ణరంజితంగానూ వుంటుంది. ఉగాదికి విడుదల.

## మితిమీరిన చిత్రాలు

తీసిన చిత్రాలు అపజయం పొందినా

—తరువాయి 11 వ పేజీలో

# చిరంజీవిపై అసూయతో ప్రతిబంధ్ నిషేధ ప్రయత్నం!

హిందీలోకి డబ్ చేయబడిన 'స్టేట్ రౌడీ' చిత్రంద్వారా ఉత్తరాదివారికి పరిచయం గావింపబడి, 'అంకుశం' హిందీ 'ప్రతిబంధ్' ద్వారా అగ్రశ్రేణి హిందీహీరోల జాబితాలో చిరంజీవి చేరిపోయినందుకు, కొందరు బొంబాయివాలాలు భరించలేకపోతుంటే; కొత్తగా సుభాష్‌ఘాయ్ దర్శకత్వంవహించే హిందీచిత్రంలో చిరంజీవి బుక్‌కావడం అక్కడివారిని మరింత తికమక పెట్టింది. అందుకని ఒక పథకం ప్రకారం 'ప్రతిబంధ్' చిత్రంపై ధ్వజమెత్తారు. సుమారు 15 'పాయింట్‌లెస్ వయొలెన్స్'వున్న 'ప్రతిబంధ్' చిత్రాన్ని ప్రాంతీయ సెన్సార్ బోర్డు వారు ఎలా అనుమతించారని ఒక ఆక్షేపణ కొత్తగా లేవదీశారు. 'అంకుశం'లో లేని ఆక్షేపణలు, విడుదలైన నాలుగు నెలలకు పైగా

**విడుదలైన నాలుగు నెలల తర్వాత సెన్సార్ ఆక్షేపణ**

ప్రజాభిమానం చూరగొన్న ఈ చిత్రం విషయమై హైదరాబాద్‌లోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయానికి సెంట్రల్‌బోర్డు అఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్‌నుంచి ఘాటుగా ఉత్తరాలు వెళ్ళాయి. కేంద్ర సెన్సార్ బోర్డు చేర్మన్ శక్తిసామంత దర్శక నిర్మాత. ఆయనపై కొందరు హిందీ హీరోలుకూడా ఒత్తిడితెచ్చి 'ప్రతిబంధ్' చిత్రాన్ని నిషేధించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదలైన నాలుగు నెలలతర్వాత ఒకచిత్రంగురించి సెన్సార్ పట్టించుకోవడం విడ్డూరమేమరి సినిమా రంగంలోనూ ప్రాంతీయభేదాలు వికృత రూపం ధరిస్తున్నాయి.

## "ఆడపిల్ల"

కొందరు నిర్మాతలు ఈ మధ్య ఒక తెలివైన పని చేస్తున్నారు. ఒక విభిన్నమైన ఇతివృత్తం తమకు నచ్చినప్పుడు అది

—తరువాయి 11వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది



నమ్మకమైన మందులకు
Sudhakar Medicals
సుధాకర్ మెడికల్స్



**మిని చెన్ని రైస్‌మిల్లు లీజుకు**

నెల్లూరుకు సమీపంలో మా దరా... గూడూరులో మినీ చెన్నై హల్లర్ రైస్ మిల్లు లీజుకు ఇవ్వబడును వివరములకు:

ఎ. శ్రీనివాసులు రెడ్డి
No. 450, Ist Cross
3rd Phase 3rd Stage,
5th Block
Bhanashankari
Bangalore-560085



18 తేదీ నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చిన ఎన్టీఆర్ ను సాదరంగా ఆహ్వానిస్తున్న జి ప్ర ప శేర్మన్ తేగా నారసింహారెడ్డి: నెల్లూరు టౌనులో జనసందోహం

## నెల్లూరుపోలీస్ (మొదటిపేజీ తరువ)

మహాశయునికే తెలియాలి. దొంగతనం జరిగిన దుకి సంతోషమో. లేక తనను ఇూళా వచ్చి, పోలీసాఫీసరుగా గుర్తించి, దొంకేవార్త చెప్పే అమాయకులున్నందుకు ఆనందమో అర్థంకాలేదు. దొంగజరిగిందని తెలిస్తే ఎక్కడజరిగింది, ఎప్పుడుజరిగింది ఎంతపోయింది అన్న కనీస సమాచారం కూడా తెలుసుకోవాలనే ఆసక్తి లేనివారిని ఇన్స్పెక్టర్లుగా నియమించడమంటే, పట్టణ పౌరులను దొంగలకు అప్పగించడం తప్ప ఏమౌతుంది? దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించుకోవడం తర్వాత కూడా దర్శించడానికి తీరికలేని, శ్రద్ధలేని సోమరి పోతుల చేతికి పౌరుల ధన మాన ప్రాణ రక్షణ బాధ్యతను అప్పగించడంకంటే. టౌను దొంగలకు బహిరంగ వేలంపెట్టి పంతులవారీగా, ప్రాంతాలవారీగా దోచుకోమని చెప్పడం మంచిదికదా?

ఈ వారంలోనే టౌనులో నాలుగైదు దోపిడీలు జరిగాయి. లక్ష్మీనగర్ అనాల్సింది హో ర హా టున సరస్వతీ నగర్‌గా నామకరణం చేసుకున్న సంపన్నుల నివాస ప్రాంతంలో 18 తేది రాత్రి రాటూరు హరికిషోర్ రెడ్డి ఇంట్లో పెద్దదోపిడీ. గ్రిల్సు తలుపు విరగొట్టుకొని లోపలకువచ్చి, ఇంట్లోనివారిని భయపెట్టి, నగలు నగదు ఎత్తుకపోయారు. 18 తేదే. మిట్టమధ్యాహ్న సమయంలో వెంక్కేమిట్టలోని డాక్టర్ సత్యనాథ్, ఇంట్లో వుండగానే లోపలకుదూరి 60 వేలు దోపిడీ చేశారు

అంతకుముందు రామమూర్తినగర్‌లో ఒకటి, రామలింగాపురంలో ఒకటి దోపిడీలు జరిగాయి.

పగటి దొంగతనాలదే పరిస్థితిం వెనవు గిరవుతేకుండా పట్టపగలే ఇళ్ళలో దూరి, దొరికినంతవరకు దోచుకుపోవటం మామూలైపోయింది. తలుపులకు తాళం పెట్టి, పక్కింటికి పోయివచ్చే అవకాశం లేకుండా పోయింది. ఆమధ్య హౌసింగ్‌బోర్డు కాలనీలో రెండు చోరీలు. ఒక ఇంట్లో దూరి దొరికినవి మూటకట్టుకొని; ఫ్రిజ్ లో ని కూరలతో డైనింగ్‌టేబిల్‌పై భోజనంచేసి; తీరిగ్గా, హాయిగా టెలివిజన్ ఆన్‌చేసి కుర్చీలో సుఖాసీనుడై వినోదిస్తుండినాడట. చుట్టుప్రక్కలవారు చూచి, గుంపుగా వచ్చేసరికి లోపల తలుపు గడియపెట్టుకున్నాడట తలుపుపగులగొట్టి ఆ దొరను పట్టుకున్నారట న్యూ మిలిటరీ కాలనీలో ఒకటి; పొదలకూరురోడ్డులో రెండు; అంతకు ముందు జర్నలిస్టు కాలనీలో ఒకటి. న్యూ మిలటరీకాలనీ అనుకొని ఇక ఇంట్లో, మధ్యాహ్నం 12-30 గంటలప్పుడు ఫాంటు షర్టు ధరించి, నోట్లో సిగరెట్‌తో ఒక్క యువకుడు గేటుదాటి లోపల ప్రవేశించబోతుంటే, చూచిఅరిస్తే తడబడే మాటలతో చల్లగా జారుకున్నాడట. ఈ విధంగా ఎన్నో జరుగుతున్నాయి దొంగతనాల సంఖ్య పెరిగేకొద్దీ, పోలీసుకు రిపోర్టు చేసేవారిసంఖ్య తగ్గిపోతున్నది. ఎవరైనా రిపోర్టు చేయదలచినా, పోలీస్ లేదు రిపోర్టు తీసుకోవటంలేదు. దుడ్డుక్క తో కావనుకోండి!

పట్టపగలు దోపిడీలు జరగడంకంటే, పోలీసులాఠకు పరువుతక్కువ విషయం ఇంకొకటుండదు. కానీ వారిలో ఏఒక్కరూ దీనికట్టేపట్టుకున్నట్లు కనబడలేదు క్రింది స్థాయి అధికారులలో కొందరు అసమర్థులైతే, కొందరు అవినీతిపరులు లక్ష్యపెట్టరు, ఈ దొంగ్రేసకం సవాలును స్వీకరించి పనిచేసే అధికారిలేరు.

టౌనులో స్త్రీలు ఒంటిమీద బంగారు గాజులుకూడా వుంచుకోలేకపోతున్నారు అనుక్షణం భయంభయంగా బ్రతుకుతున్నారు. ముఖ్యమంత్రి స్వంతటౌనులో ఈ దుస్థితి ఏర్పడడం విచారకరం. భూపతి జాలిగారూ సింహపురి పౌరులను చోర భయంనుండి విముక్తిచేయండి. వారికి కంటినిండా నిద్రను ప్రసాదించండి!

★

### ఎన్టీఆర్

(11 వ పేజీ తరువ)

లేదు. జనమూ పల్చబడ్డారు.

ప్రదర్శన తర్వాత గాంధీ విగ్రహావిష్కరణ పట్టణ ప్రథమపౌరుడు రామారావుగారికి పాదప్రమాణం చేసి, తెల్లదొరలు తరలిపోయినా మనలో బానిస మన సత్వంమాత్రం చెరగిపోలేదని గాంధీ మహాత్మునికి సవినయంగా ఎరుకపరచారు. గాంధీబొమ్మను ఆవిష్కరించి, బెజవాడ గోపాలరెడ్డిగారిని, యాభైఏళ్ళనాడు గాంధీ విగ్రహస్థాపనలో ప్రముఖపాత్ర వహించిన వృద్ధ వికేలరి శ్రీ పత్తి సుబ్బారావును శాలువతో సత్కరించారు ఎన్టీఆర్.

తర్వాత ప్రక్కనున్న ఏర్పాటుచేసిన వేదికపై సభ. సైకులు హోరుగా విఫలమైనాయి. మూడువందలలోనికివారికి తప్ప, ఆ రణగొణధ్వనిలో ఎవరేమి మాట్లాడుతున్నారో వినిపించలేదు వెనుకనిలబడిన వారందరూ అక్షరాలా ''ప్రేక్షకులే'' అయ్యారు తారకరామునివారి తిట్లపురాణం సౌండుస్ఫెక్టులోనే నిగిరిపోయింది. పక్తుదుష్టం హింసాత్మకమైన హత్యల్ని చూస్తూ, తాను కుంటిందని అన్నగారు ఆవేదనపడిపోయారు (వంగవీటి రంగా అన్నగారికితెలుసు గాక!)

కన్వీనర్ పదవికి రాజీనామా గోకిపారేసిన శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తప్ప, దక్కిన జిల్లా తెలుగు నాయకులందరూ ఒక్కరు తప్పిపోకుండా అన్నగారి వెంట వుండినారు. రామనారాయణరెడ్డి మాత్రం గెస్ట్‌హౌస్‌లో ఒక్క దండంపెట్టి, సెలవు తీసుకున్నారు. ×

### రాజధానిలేఖ

(మొదటిపేజీ తరువ)

రని విద్యాసాగరరావు విమర్శరావు హనుమంతరావు దోరణి చూస్తుంటే ముఖ్యమంత్రిని 'అర్ధాసనం' కోరే విధంగా వుందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా హనుమంతరావు ధోరణిపై విమర్శలు గుప్పిస్తున్నారు. హనుమంతరావు ఏ విధంగా ప్రతిపక్ష కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటున్నారో సాక్ష్యాధారాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పి సి సి చీఫ్ వ్యవహార ధోరణిని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తూర్పారబట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అభిజ్ఞవర్గాల కథనం. ★



# పెండ్లి పిలుపు

మిత్రులకు - నమస్కారములు

మా కుమారుడు చిరంజీవి శ్రీనివాస్ B E. వివాహం సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ సి. వి. శేషారెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి శైలజ B A. తో 2-3-91 తేది ఉదయం 7-06 నుండి 8-42 గంటలమధ్య నెల్లూరు టి టి డి కళ్యాణమండపంలో జరుగుతుంది. అందరికీ ఆహ్వానాలు పంపాము. మాలోపంతోనో, లేక తపాలావారి లోపంతోనో మీకు అందనట్లయితే అన్యథా భావించక ఇదే మా స్వంతపిలుపుగా భావించి తప్పక వివాహానికివచ్చి దంపతులను ఆశీర్వదించమని ప్రార్థిస్తున్నాను.



వందనాలతో
మీ
టిటుకూరు బ్రహ్మారెడ్డి.